




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 20 మే 2025

పేజీలు 10

### కదిరి మున్సిపాలిటీ

# టీడీపీ కైవసం..

- కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా దిల్షాదున్నీసా ఏకగ్రీవంగా ఎన్నిక
- వైస్ చైర్మన్లుగా సుధారాణి, రాజశేఖరాచారి ఎన్నిక
- చైర్మన్, వైస్ చైర్మన్లకు నియామకపత్రాలను అందించిన ఎన్నికల అధికారి వీవీఎస్ శర్మ








**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి మున్సిపాల్టీ తెదేపా ఖాతాలో చేరింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఎన్నికల అధికారి,కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికలు మున్సిపల్ సమావేశ భవనంలో నిర్వహించారు.ఈ ఎన్నికలకు మొత్తం 36మంది కౌన్సిలర్లలో 25 మంది కౌన్సిలర్లు పాల్గొనడం జరిగింది. మొదటగా చైర్‌పర్సన్ ఎంపిక నిర్వహించగా, కౌన్సిలర్లంతా ఏకగ్రీవంగా 10 వార్డు కౌన్సిలర్ దిల్షాదున్నీసాను మున్సిపల్ చైర్‌పర్సన్ గా ఎన్నుకొన్నారు. ఆపై వైస్ చైర్మన్లగా సుధారాణి, రాజశేఖరాచారి లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లచే ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించి, వారికి నియామక పత్రాలు అందజేశారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికను వైసీపీకి చెందిన కౌన్సిలర్లు బహిష్కరించారు. ఈ సందర్భంగానే చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తమపై నమ్మకంతో తనను చైర్‌పర్సన్‌గా ఎంపిక కృషి చేశారని, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కృతజ్ఞతలు

మిగతా 4లో

### కూలేంత వరకు

# కార్యాలయాలను మార్చరా?

- పాతబడిన భవనాల్లోనే ఏడేళ్లుగా అనంతపురము అర్బన్,రూరల్ తహశీల్దార్ కార్యాలయాలు
- వర్షాలకు కారుతున్న.... ఎండలకు పెచ్చులుదూతున్న భవనాల్లోనే విధులు
- భారీ వర్షాలొస్తే ఎప్పుడు ఏమవుతుందోనన్న భయాందోళనలు
- జిల్లా ఉన్నతాధికారులు ఇటు వైపు చూడాలంటున్న అర్బన్,రూరల్ మండల ప్రజలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా ఇరిగేషన్ శాఖకు చెందిన కార్యాలయాల్లో గత ఏడు సంవత్సరాలుగా అనంతపురము అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యాలయాల గదులు పాతబడి... గోడలు నెర్రెలు చీలి.. వర్షాకాలంలో నీరు కారుతూ... ఎండ కాలంలో కార్యాయాలపై పెచ్చులు ఊడుతూ ప్రమాదకరంగా కనిపిస్తున్నప్పటికి.. ఈ కార్యాలయాలను ఇప్పట్లో మార్చే పరిస్థితులు కనిపించడం లేదు. అసలే పాత భవనాలు.. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కురిసే వర్షాలకు కార్యాలయ భవనాలు నానిపోయి, గోడలన్నీ నిమ్మెత్తి... పాచిపట్టి.... కార్యాలయాల్లో వర్షం నీరు కారుతూ... ఎప్పుడు ఏం జరుగుతోందనన్న భయందోళనల మధ్య అనంతపురము అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయాల్లో ఉద్యోగులు ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయాల్లోనే మండల సర్వేయర్, పౌరసరఫరాల శాఖ (సీఎస్‌డిటి) గదులు పరిస్థితి అంతే అధ్వానంగా ఉన్నాయి. కార్యాలయాలు చట్టు ఉన్న పిచ్చిమొక్కలు.. పాతబడి దెబ్బతిన్న కిటికిలు... సరైన మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే అనంతపురము అర్బన్, రూరల్ మండల ప్రజలు సైతం కార్యాలయాల భవనాలు చూసి మండల తహశీల్దార్ కార్యాలయాలేనన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పైగా నగర శివారులో ఉన్న తహశీల్దార్ కార్యాలయాల తలుపులు, కిటికిలు పూర్తిగా పాతబడి ఉండటంతో ఎవరైనా వాటిని పగలకొట్టి

మిగతా 4లో

### జంట హత్య కేసు

# నిందితుల అరెస్ట్

- నాలుగు కొడవళ్ళు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి వెంకటేశ్వర్లు



రాప్తాడు మేజర్ న్యూస్ :గత శనివారం మండల కేంద్రం రాప్తాడు లో గంగలకుంట పొలంలో భూ వివాదం ఘర్షణలో జరిగిన జంట హత్యలు కేసులో నిందితులను సోమవారం ఆరుగురని అరెస్టు చేశామని వారి వద్ద నుండి నాలుగు కొడవళ్ళు స్వాధీనం చేసుకున్నామని అనంతపురం రూరల్ డిఎస్పి టి వెంకటేశ్వర్లు , శ్రీ హర్ష తెలిపారు . ఈ సందర్భంగా స్థానిక రూరల్ డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జంట హత్యల కేసు పై విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు గంగలకుంట గ్రామ పొలంలో ఈనెల 17వ తేదీన చిగిచెర్ల నారాయణరెడ్డి అతని భార్య ముత్యాలమ్మ ఘర్షణలో హత్యకు గురయ్యారు అని నారాయణరెడ్డి కుమారుడు ప్రదీప్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుల కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలించామని

మిగతా 2లో

# మడకశిరలో ఘనంగా మినీ మహానాడు

- హాజరైన హిందూపురం ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి
- వందలాదిమందిగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు



మడకశిర మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి మినీ మహానాడు కార్యక్రమాన్ని స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాయకులు పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి, జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాకు వందనాలు చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందన్నారు.నన్ను నమ్మి నియోజకవర్గ కార్యకర్తలు గెలిపించినందుకు అందరికీ సేవకుడిగా పనిచేసి కార్యకర్త కష్టసుఖాలు ఎల్లవేళలా తోడుగా ఉంటానన్నారు.నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. ప్రధానంగా తెలుగు దేశం పార్టీ ముసుగులో నమ్మకద్రోహం చేసిన నమ్మకద్రోహులను సహించేది లేదన్నారు. మడకశిర నియోజకవర్గాని కి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలన్నీ అమలు చేసే దిశగా కార్యాచరణ చేసి ముందుకు సాగుతున్నామన్నారు . గతంలో మడకశిర నియోజకవర్గం నుండి వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన సీనియర్ నాయకులు మడకశిరకు ఒక్క మార్కెట్ ను కూడా ఏర్పాటు చేయలేదని కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మడకశిర కు వక్క మార్కెట్ ను ఏర్పాటు చేయబో తున్నామన్నారు. అదేవిధంగా మడకశిర నియోజక వర్గంలో రెవెన్యూ సమస్య లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రాంతంలో ఆర్డిఓ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఆర్ అనంత పురం గ్రామం వద్ద త్వరలోనే డిఫెన్స్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు.. నియోజకవర్గాన్ని సోలార్ హబ్ గా మార్చే దిశగా మడకశిర , గుడిబండ , రొల్ల, అగలి మండలాలలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబో తున్నామని అదేవిధంగా అగలి మండలంలోని గాయత్రి కాలనీలో

మిగతా 2లో

# ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

## – కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు ఎంఈఎఫ్ విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఎస్సీ ఉద్యోగులకు పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లోని రెవిన్యూ భవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్ మాట్లాడుతూ ఏపీ విద్యాశాఖలో టీచర్ల పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు అమలు చేస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. ఇదే తరహాలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల పదోన్నతులలో కూడా ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా సిఫార్సులు, మంత్రివర్గ ఉప సంఘం సిఫార్సులను అమలు చేసి ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ ఉద్యోగులకు అందించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఎస్సీ వర్గీకరణ మేరకే పదోన్నతులు కల్పించేలా అన్ని శాఖలకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళులు



కూడేరు మేజర్ న్యూస్: పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా కూడేరు లోని సిపిఎం ఆఫీసు నందు పూలమాలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో 1917 లో జన్మించి 1985లో మరణించారని సుందరయ్య విద్యార్థి దశ నుంచి విద్యార్థుల సమస్యల పట్ల అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో ఆందోళన పోరాటాలు చేశారన్నారు. వారు స్థాపించిన పార్టీ ఆ మహానుభావుని ఆశయాలు లక్ష్యాలు తీసుకొని కూడేరు మండలంలో కూడా పార్టీను ప్రజాసంఘాలు విస్తరించడానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కరీం మండల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, అరుణమ్మ .రామక్క మహిళలు కాంతమ్మ శ్రీలక్ష్మి ఇంద్రాణి. కమల .రమాదేవి పార్వతి పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా జి. సంతోష్ కుమార్ ఎన్నిక



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా అనంతపురం జిల్లాకు చెందిన జి. సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు.అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) 17వ జాతీయ మహాసభలు తిరుపతి లో సుఖ్జిందర్ మహేసరి ప్రధాన కార్యదర్శిగా, రౌషన్ కుమార్ సిన్హా అధ్యక్షుడిగా , 45 మంది కార్యవర్గ సభ్యులు, 107 మంది కౌన్సిల్ సభ్యులు నూతన నాయకత్వంలో సంతోష్ కుమార్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ 17వ జాతీయ మహాసభలలో అనేక యువజన, విద్యార్థి, మహిళా,కార్మిక, కర్షక సమస్యలపై చర్చలు జరిగాయని, పాలకులు అవలంబిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు జరిపి, తీర్మానాలు రూపంలో భవిష్యత్ పోరాటాలను ఈ మహాసభ కార్యాచరణ ద్వారా రూపొందించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు ద్వారా మాత్రమే నిరుద్యోగం తగ్గుతుందన్నారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఎన్డీఏ కూటమి నిరుద్యోగ ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వెంటనే వెంటనే నిరుద్యోగ భృతి రూ 3 వేలు ఎటు వంటి ఆంక్షలు లేకుండా అమలుకు పోరాడుతామని సంతోష్ కుమార్ తెలిపారు.

# జూన్ 10న ముత్యాలమ్మ తల్లి దేవర మహోత్సవం

## – భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్న ఆలయ ప్రధాన పూజారి

## – దేవర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని భక్తులకు పిలుపు

గుంతకల్లు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జి కొట్టాల గ్రామంలో కొలువుదీరిన శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవర మహోత్సవం జూన్ 10న నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు తెలిపారు.ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేసామన్నారు. దేవర మహోత్సవానికి వచ్చిన భక్తులకు భోజనం సదుపాయం, త్రాగునీరు ఏర్పాట్లు చేస్తామన్నారు.దేవర మహోత్సవానికి జిల్లా నలుమూలల నుండి వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన పూజారి గంగరాజు కోరారు.

# జంట హత్య కేసు నిందితుల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

సోమవారం మండలం లోని గంగలకుంట క్రాస్ వద్ద 6 మంది ముద్దాయిలను అరెస్టు చేసి నాలుగ ఇనుప వేట కొడవలను, కట్టెల ను స్వాధీనం చేసుకున్నామని , ము ద్దాయిలు రాప్తాడు కు చెందిన పామెల్ల ధనుంజయ , పామెల్ల ఇంద్రశేఖర్ , నీరు గంటి నిరంజన్ రెడ్డి, కందుకూరు హనుమంత రెడ్డి , గంగలకుంట బుడగ లక్ష్మీనారాయణ , రాప్తాడు దండు నరేంద్ర లను రిమాండ్ కు తరలించామన్నారు

మిగతా ముద్దాయిలను త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ హర్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భాస్కర్ , రుద్ర , రంజన్ కుమార్ వేముల నాయుడు పాల్గొన్నారు.

# మడకశిరలో ఘనంగా మినీ మహానాడు

మొదటి పేజీ తరువాయి

పరిశ్రమలో రాబోతున్నాయని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని గ్రూపు రాజకీయాలకు నాయకులు దూరంగా ఉండాలన్నారు.. గ్రూపు రాజకీయాలు చేసి పార్టీని డ్యామేజ్ చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఒక్క రూపాయి లంచం లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అందజేశామని , త్వరలో మరో 500 ట్రాన్స్ఫార్మర్లు రాబోతున్నాయ న్నారు. తద్వారా నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ రైతులకు ట్రాన్స్ఫార్మర్ల కొరత రాదన్నారు.మడకశిర నియోజకవర్గానికి త్వరలో 20 సబ్ స్టేషన్లు రాబోతున్నాయన్నారు., పవర్ గ్రిడ్ ఏర్పాటు తో నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో మండలానికి ఒక బోరు కూడా వేయలేదన్నారు.. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి, ఆ గ్రామాలలో బోర్లను వేశామని ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 150 బోర్లు ప్రస్తుత ప్రభుత్వంలో వేయించామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ సొంత ఇంటికలను నెరవేర్చే విధంగా నియోజకవర్గానికి 20 ఇల్లు త్వరలో రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఐదు మండలాల కన్వీనర్లు, కార్యదర్శులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మెంబర్లు, జడ్పీటిసి సభ్యులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దళిత విద్యార్థిపై దాడి చేసిన యువకులను అరెస్టు చేయాలి

## – అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి సంఘాల నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ ను కిడ్నాప్ చేసి కులం పేరుతో దూషించి.. హత్య చేసేందుకు ప్రయత్నించిన యువకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పిడిఎస్ యూ, ఏఐఎస్ఎఫ్, రాయలసీమ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, అరుణోదయ సంస్కృతిక సమైక్య జిల్లా కార్యదర్శిచంద్రప్ప ,ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన, మాట్లాడుతూ బీటెక్ దళిత విద్యార్థి జేమ్స్ పై మూత్రం పోసి మరి విచక్షణ రహితంగా నోటిలో తన అండర్వేర్ ని కుక్కే చిత్రహింస పెట్టి ఘోరంగా దాడి చేశారన్నారు . ఆ విద్యార్థి నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ,ఘాతకానికి పాల్పడ్డ వ్యక్తులకి ప్రభుత్వ అండ ఉండడంతో చిన్న కేసు పెట్టి ,చెప్పిన వారిపై కాకుండా ఇతరులపై కేసు నమోదు చేయడం చాలా అన్యాయం అన్నారు. ప్రభుత్వం అసలైన వారిపై కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు ఓబయ్య, పిడిఎస్యు జిల్లా కోశాధికారి బందారు శంకర్ జిల్లా కమిటీ నాయకులు కే.ఉదయ బాబు, తేజ పాల్గొన్నారు.

# మహానాడుకు తరలి రండి..

నల్లచెరువు,మేజర్ న్యూస్ : నేడు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి పట్టణం నందు పివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే మహానాడు కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జులు, కూటమి అనుబంధ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీర్మానాలు చేయడం తో పాటు కార్యకర్తల ఆదుకోవడానికి చేస్తున్న కృషిని వివరిస్తారని పేర్కొన్నారు.

# 90 శాతం సబ్సిడీతో విత్తన వేరుశనగ పంపిణీ చేయాలి

## – ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున డిమాండ్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: జిల్లాలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ సాగు అంచనా 3.43.232 హెక్టార్లలో సాగు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది వేరుశనగ పంట 1.82 లక్షల హెక్టార్లలో సాగు అవుతుందని తక్కువగా అంచనా వేసి ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేసే విత్తన వేరుశనగ కేటాయింపులు తగ్గించడం అన్యాయం అని విత్తన కేటాయింపులు పెంచి 90 శాతం సబ్సిడీతో వేరుశనగ కందులు ఉలవ ఇతర ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని రైతు సంఘం మండల కమిటీ ప్రభుత్వాన్ని కోరుతు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తాసిల్దార్ ముని వేలుకు వినతి పత్ర రూపంలో ఆయనకి అందించారు.. జిల్లాలో లక్షల ఎకరాల్లో సాగు అవుతున్న వేరుశనగ పంటకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సరఫరా చేస్తున్న విత్తన వేరుశనగ కీలకంగా ఉంటుంది గత సంవత్సరం పంట చేతికి వచ్చే సమయంలో పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగింది పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయారు దీనివల్ల రైతులు ఆత్మహత్యలు జరిగాయి విత్తనాల కోసం రైతుల నుండి రైతులు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం లేదు ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలే పంటకు మూలమవుతుంది ఖరీఫ్ కు రైతులు సిద్ధమవుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం వేరుశనగ కేటాయింపులు గత సంవత్సరం 76.710 క్వింటల్ కేటాయించారు. ప్రస్తుత ఖరీఫ్ కు 54.184 క్వింటాళ్ల కేటాయించడంతో రైతులలో ఆందోళన నెలకొన్నది ప్రభుత్వం విత్తన కేటాయింపులు పెంచి జిల్లాలో కరువు పరిస్థితుల దృశ్య 90% సబ్సిడీతో విత్తన వేరుశనగ పంపిణీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే ఎరువులు పురుగుల మందులు రైతు సేవ కేంద్రాల ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవడానికి ఈ క్రింది డిమాండ్స్ పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కామ్రేడ్ సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



**-సిపిఎం కార్యదర్శి కోరి నాగరాజు**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కనేకల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోరి నాగరాజు అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వార్తలు సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పార్లమెంట్ తొలి ప్రతిపక్ష నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం ఆయన్ని మనం స్మరించుకోవడం మన అదృష్టం అన్నారు.

## డ్రై ఫ్రూట్స్ అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి వారు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**



గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారు దక్షిణాది హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండవ రోజు డ్రై ఫ్రూట్స్ అలంకరణలో శ్రీ స్వామి వారు ఉదయం 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 :00 గంటల వరకు యాగశాల నందు సుందరకాండ, మన్యుసూక్త పారాయణములు, శ్రీరామ ఆంజనేయ మూలమంత్ర అనుష్టానములు, పాత్ర కాల ఆరాధన, సుందరకాండ హెూమము, మన్యుసూక్త హెూమము, హారతి, తీర్థ ప్రసాద వితరణ, మరియు సాయంత్రం 4:30 నిమిషాల నుండి రాత్రి 8: 30 నిమిషాల వరకు శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తికి తమలపాకుల లక్షార్చన, యాగశాల నందు సుందరకాండ, మన్య సూక్త వేద పారాయణ, సాయంకాల ఆరాధన, మన్య సూక్త హెూమము, శ్రీరామ్ ఆంజనేయ మూలమంత్ర అనుష్టానములు, వేద గోష్ఠి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె. వాణి, ఆలయ చైర్మన్ కె. సుగుణమ్మ, వేద పండితులు, అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### పోరాట యోధుడు..

## దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పేద ప్రజలు, వలస కూలీల పక్షాన పోరాడిన పోరాటయోధుడు దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి, ఎం బాల రంగయ్య అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. మచ్చలేని మహనీయుడని, భారతదేశ తొలి ప్రతిపక్ష నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కీర్తించారు. తనకున్న వందల ఎకరాల సాగు భూమిని నిరుపేదలకు పంచి, నిరుపేదగా జీవించి, పేదల పక్షాన నిలిచిన గొప్ప త్యాగమూర్తి అని తెలిపారు. తెలంగాణ విముక్తి కోసం సాగించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తన వంతు భూమిక పోషించిన ఉద్యమకారుడని కొనియాడారు. పార్లమెంటుకు ఎన్నికైన తర్వాత సైకిల్ మీద వెళ్లి పేదల పక్షాన తన గళం వినిపించి, ప్రభుత్వ విధానాలు అమలు చేయాలని పోరాడే వారని, వారి పోరాట ఫలితంగానే నేడు కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించినట్లు గుర్తు చేశారు. మండల వ్యాప్తంగా సిపిఎం పార్టీ విస్తరించడానికి మనందరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కమిటీ సభ్యులు మురళి, వీరాంజనేయులు, జ్ఞానమూర్తి, సిద్ధప్ప, ప్రజా సంఘాలు, కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు, సుంకన్న, కోనంకి రాముదు తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా

# మినీ మహానాడు

**హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణం బలిజ కల్యాణమండపం నందు గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండారు అధ్యక్షతన మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధులుగా గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ హాజరయ్యారు. గుమ్మనూరు నారాయణ స్వామి గుమ్మనూరు శ్రీనివాసులు, కేసీ హరి కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు అనంతరం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి ఎస్ కృష్ణారెడ్డి, మినీ మహానాడులో తొమ్మిది తీర్మానాలు ప్రవేశపెట్టారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల్ల ప్రభాకర్ చౌదరి తొమ్మిది తీర్మానాలను ఆమోదించి బలపరిచారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కరద్వానాలతో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి హిమబిందు, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ తలారి మస్తానప్ప తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేశారని, పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు దానిని కొనసాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీ అని పార్టీ మీద అభిమానం తో కేవలం 41రోజుల్లోనే నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు. కచ్చితంగా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారికి అన్ని విధాలుగా న్యాయం చేస్తానని గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించడం సరికాదు

**-ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి హనుమప్ప**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఒక సభ్యున్ని తొలగించే అధికారం స్థానిక మండల శాఖ కే ఉంటుందని, అలా కాకుండా ఏకపక్ష ధోరణితో, కుట్రపూరిత ఆలోచనతో సభ్యత్వం నుంచి తొలగిస్తూ రాష్ట్ర శాఖ నిర్ణయం ప్రకటించడం సరైన విధానం కాదని ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప తెలిపారు. తనను ఏపీటీఎఫ్ ప్రాథమిక సభ్యత్వం నుంచి రెండేళ్ల తొలగించినట్లు రాష్ట్ర కార్యదర్శి పాపిరెడ్డి ప్రకటించడాన్ని ఖండిస్తూ ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప సోమవారం స్థానిక పెన్షనర్ భవనమునందు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బి. హనుమప్ప మాట్లాడుతూ ఏపీ ఉపాధ్యాయ సమాఖ్యలో ప్రాథమిక సభ్యత్వం అనేది మండల శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని గుర్తు చేశారు. మండల, జిల్లాస్థాయి ఉపాధ్యాయుల సభ్యత్వ విరాళాలతో మాత్రమే రాష్ట్ర సమాఖ్య నిర్వహణ ఆధారపడి ఉంటుందని తెలిపారు. అలాంటప్పుడు ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించే నిర్ణయం రాష్ట్ర శాఖ పరిధిలోకి రాదని అలాంటి అధికారం మండల స్థాయి శాఖకు మాత్రమే ఉంటుందన్న విషయం రాష్ట్ర శాఖ తెలుసుకోకపోవడం అనాలోచిత నిర్ణయమే అని అన్నారు. సంఘంలో ఖాళీ స్థానం రాష్ట్ర కార్యదర్శి భర్తీకి 2024 అక్టోబర్ 14, 15వ తేదీలలో రాష్ట్ర సంఘం నిర్వహించిన సబ్ కమిటీ కార్యవర్గ సమావేశంలో అనంతపురం జిల్లా నుంచి 9మంది సబ్ కమిటీ మెజార్టీ మెంబర్లు బి. హనుమప్ప పేరును ప్రతిపాదిస్తూ తీర్మానించిన లేఖను రాష్ట్ర సంఘానికి పంపినట్లు చెప్పారు. సబ్ కమిటీ మెజార్టీ సభ్యుల ప్రతిపాదనను పక్కన పెట్టి కేవలం ఇద్దరు సభ్యుల నిర్ణయం మేరకు రాష్ట్ర కార్యదర్శిగా పాపిరెడ్డి ఎంపికైనట్లు పత్రికా ప్రకటన ఇచ్చారని, ఈ ఎన్నిక బహిరంగంగా కానీ అభ్యర్థ సమక్షంలో కానీ నిర్వహించకుండా పాపి రెడ్డికే మెజార్టీ ఉన్నట్లు అడ్డదారుల్లో ఆయనను ఎన్నుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లుబాటు కాదని పేర్కొన్నారు. ఈ ఎన్నికను ఖండిస్తూ 2024 అక్టోబర్ 18 వ తేదీ జిల్లా శాఖ పత్రికా ప్రకటన ఇచ్చినట్లు తెలిపారు. ఇలాంటి చర్యలను జీర్ణించుకోవాలని పాపిరెడ్డి తనను ఏపీటీఎఫ్ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించినట్లు కొన్ని పత్రికల్లో ప్రకటన ఇవ్వడం కేవలం తన పట్ల కక్ష సాధింపు ధోరణిగా భావిస్తున్నట్లు బి హనుమప్ప వెల్లడించారు. తన ప్రాథమిక సభ్యత్వం పట్ల రాష్ట్ర సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ లాయర్ నుంచి నోటీసు పంపడం జరిగిందని, విషయం లీగల్ ప్రొసీడింగ్స్ లో ఉన్నందున నిన్నటి రోజు పాపిరెడ్డి సమాజంలోనూ, ఉపాధ్యాయ వర్గములోనూ తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉన్నందున పాపిరెడ్డి పై లీగల్ గా కోర్టు, పోలీస్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తన ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడానికి ప్రధాన కారణం 2022 లో జరిగిన గుంటూరు, కృష్ణ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన పాండురంగ వరప్రసాద్ ఎన్నికల నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వ్యయం కోసం నిధులు సమీకరించడం జరిగిందని, ఇందులో భాగంగా అనంత జిల్లా శాఖ నుంచి నిధులు సమకూర్చి పంపినట్లు చెప్పారు. జిల్లా శాఖ నుంచి రాష్ట్ర సంఘానికి, ఎన్నికల కమిటీకి అందిన విరాళాల వివరాలను తెలియజేయాలని అడగడం జీర్ణించుకోలేని పాండురంగ వరప్రసాద్ నన్నే లెక్కల వివరాలు అడుగుతావా అని తన పట్ల ఆగ్రహం వ్యక్తం చేసినట్లు గుర్తు చేశారు. అనంత జిల్లాలో ఉన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ లక్షల్లో ఎన్నికల పండ్ వసూలు చేసి రాష్ట్ర సంఘానికి, ఎన్నికల కమిటీకి కేవలం రూ.25000లు మాత్రమే పంపినట్లు రాష్ట్ర కమిటీకి తాను లేక పంపడంతో అకౌంటు మార్పు జరిగినట్లు పేర్కొన్నారు. కేవలం రానున్న అక్టోబర్, సెప్టెంబర్ నెలల్లో జరిగే రాష్ట్రస్థాయి ఎన్నికలలో తన అడ్డు తొలగించుకునే కుట్రలో భాగంగానే తనను ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారని అగ్రహం చేశారు. ఇది వ్యక్తిగత అనాలోచిత నిర్ణయమేనని, నిబద్ధత కలిగిన, ఎలాంటి ఆర్థిక అభియోగాలు, సంఘ వ్యతిరేక కార్యక్రమాలు లేని తనను ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించడం అన్యాయమని, ఇలాంటి కక్షపూరిత చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ఏపీ టీఎస్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి హనుమప్ప విలేకరులకు వెల్లడించారు.



# ఘనంగా కాశీ విశ్వనాథ స్వామి పల్లకి సేవ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నం దు సోమవారం సాయంత్రం ఉయ్యలోత్సవం పల్లకి సేవ భధ్రాదుల మధ్య కన్నుల పండుగ గా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కైప ద్వారకనాథ్ శర్మ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం శివ భక్తాదుల మధ్య ఉయ్యాలోత్సవంతో పాటు పల్లకి సేవ అత్యంత భక్తిశ్రద్ధల మధ్య శివనామ స్మరణలతో దేవాలయం మార్మోగింది. పల్లకి సేవ ఉత్సవానికి ఉభయ సేవ కర్తలుగా శ్రీ చెన్నమ రెడ్డి గారి గోపాల్ రెడ్డి ఆయన సతీమణి కళావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు.

SHAIK KARISHMA (Old)
D/o THANISHA KAREEM (Old)
Door No: 1-701, 2nd Road, Anantapur, Andhra Pradesh - 515 001. Have Changed my Name & Father Name to
SHAIK KARISHMA (New)
D/o. TAILOR KAREEM (New)
DOB:- 10-01-1988 For all future purposes.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉరవకొండ తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఆయుష్ సత్యప్రసాద్ రావు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉరవకొండ తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆయుష్ డిపార్ట్మెంట్ కు చెందిన కె.సత్యప్రసాద్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన వారి కాలపరిమితి మూడు సంవత్సరములు ఉంటుంది. ఈ సందర్భంగా ఎన్నికైన సత్య ప్రసాదరావు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తామని ఈ అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి. గోపికృష్ణ కి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాము నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేని కలిసిన మండల టిడిపి నాయకులు



నార్పల,మేజర్ న్యూస్ :శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ని నార్పల మండల టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, ఆకుల అరుణమ్మ,ఆకుల విజయ్ కుమార్ బాబు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నార్పల మండలంలో టిడిపి పార్టీ అభివృద్ధి మరియు గార్లదిన్నె మండల కేంద్రంలో ఈనెల 21న నిర్వహించే టిడిపి మినీ మహానాడుకు నార్పల మండలం నుండి అత్యధికంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు.

## వైభవంగా వాల్మీకి శ్రీ మహర్షి విగ్రహ ప్రతిష్ట



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో బెంగళూరు రోడ్ నందు వాల్మికి దేవాలయంలో వాల్మీకుల పెద్దల ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ప్రాణప్రతిష్ఠాపన, మూర్తిహెూమం, కళాహెూమం, అంగ హెూమం, గోవు, మహాకుంభాభిషేకం, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ మానవత విలువలు సమాజంలో మానవుడు నివాసయోగ్యమైన విధానాన్ని రామాయణ గ్రంథం ద్వారా విశ్వానికి చెప్పిన వారు ఆదికవి మహర్షి వాల్మీకి రామాయణం ను ఏడు కాండలు 24 వేల శ్లోకాలను ద్వారా చక్కటి రామాయణాన్ని అందించినటువంటి మహర్షి వాల్మీకి పరివర్తన మార్గాన్ని ప్రపంచానికి చూపించారని అటువంటి మహెూన్నతను ఋషికి ఆలయం ద్వారా పూజించుకోవడం సుకృతమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ బె వనిహల్లి ఆనంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆదినారాయణ, శ్రీనివాసులు వాల్మీకి కుల పెద్దలు, భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వాల్మీకి శ్రీ మహర్షి విగ్రహ ప్రతిష్ట



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ పరిధిలోని శ్రీ వాల్మీకి సర్కిల్లో నూతనంగా నిర్మించిన శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయంలో వాల్మీకి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో హిందూపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త టియన్ దీపికమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప, ఆదినారాయణప్ప, డిఆర్జి శ్రీనివాసులు తదితరులు దీపికమ్మ కు దుశ్శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# కదిరి మున్సిపాల్టీ టీడీపీ కైవసం..

**మొదటి పేజీ తరువాయి**

తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కందికుంట ఆదేశాల మేరకు మున్సిపాల్టీ అభివృద్ధికి బాధ్యతగా కృషి చేస్తానన్నారు. వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖరాచారి మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తమపై విశ్వాసం ఉంచి, వైస్ చైర్మన్లుగా నియామకానికి కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగానే నూతనంగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లను అధికారులు, తెదేపానాయకులు మున్సిపల్ కార్యాలయంలో పూల మాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐలు డివి నారా



యణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు,బందోబస్తు చర్యలు చేపట్టారు.

# కూలేంత వరకు కార్యాలయాలను మార్చరా?

**మొదటి పేజీ తరువాయి**

రెవిన్యూ రికార్డుల దొంగతనం, నిప్పుపెట్టే పెడితే ప్రజల విలువైన ఆస్తుల రికార్డులకు భద్రత లేకుండా పోయే ప్రమాదం కూడా ఉంది. ఇలాంటి ఘటనలు జిల్లాలో.. రాష్ట్రంలో పలు చోట్ల జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. అంతే కాక త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్నందున కార్యాలయాల పాత బడిన భవనాలు దెబ్బతిని ఏదైనా ప్రమాదం జరగకముందే... ఒకసారి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనంతపురము అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయాలను పరిశీలిస్తే...ఇక్కడ భవనాలు, వసతులు ఏ పరిస్థితుల్లో ఉన్నాయో...వారికే అర్థమవుతాయి. అప్పుడైనా వారు వేగంగా స్పందించి అనంతపురము అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయాలు మార్పు చేస్తారో లేదో వేచి చూడాలి.



### దొంగతనం కేసులో

# ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

### – పట్టణ సీఐ నగేష్ బాబు

మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న, పెనుగొండ డిఎస్పి నరసింగప్ప ఆదేశాల మేరకు గత నెల ఏప్రిల్ 25వ తేదీన జరిగిన దొంగతనం కేసులో ముగ్గురుని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేశామని పట్టణ సిఐ నగేష్ బాబు తెలిపారు. స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సిఐ నాగేష్ బాబు మాట్లాడుతూ, గత ఏప్రిల్ నెల 25వ తేదీన గోవిందాపురం గ్రామంలో జరిగిన ఓ శు భ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా రంగసముద్రం గ్రామానికి చెందిన మహిళ కార్యక్రమాన్ని ముగించుకుని తిరుగు ప్రయాణంలో భాగంగా బస్సు కోసం ఎదురుచూస్తుండగా టిడి పల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమెను మడకశిర మీదుగా పావగడకు తీసుకువెళ్తానని నచ్చజెప్పి ఆమెను తీసుకెళ్లారన్నారు. ఆమె దాలగొంది గ్రామం దాటిన తర్వాత కనుమ మారెమ్మ దేవస్థానం కు పోవు దారిలో ఉన్న నిర్మానుష్యమైన ప్రాంతమైన క్వారీ వద్దకు ఆమెను తీసుకెళ్లి, కత్తితో ఆమెను భయపెట్టి ఆమె వద్ద ఉన్న బంగారు కమ్మలను, తాళిబొట్టు అదే విధంగా లక్ష్మీ బొట్టు, బంగారు పూసలు ఉన్న దండను ఆమె నుండి అశోక్ లాక్కొని పరారయ్యాడని బాధితురాలు నిన్నటి రోజు ఆదివారం మడకశిర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని సిఐ నగేష్ బాబు తెలిపారు. నేడు సోమవారం పట్టణంలోని సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు అశోక్ ను అదేవిధంగా తనకు సహకరించిన నాగమణి, మల్లికార్జున వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేశామని పట్టణ సీఐ నగేష్ బాబు తెలిపారు. ఈ కేసులో ప్రత్యేక చొరవ చూపిన కానిస్టేబుల్ అన్వేష్ ను సిఐ నగేష్ బాబు అభినందించారు.



## కుక్కల దాడిలో 20 గొర్రెపిల్లలు మృతి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:కుక్కల దాడిలో 20 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేకులకుంటలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన గొల్ల నాగభూషణం, హరిజన రవి లకు సంబంధించిన 20 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందాయి. రాత్రి వర్షం పడడంతో గొర్రె పిల్లలను గూట్లో వేసిన కొద్దిసేపటికి దాడి చేసి నష్టం కలిగించా యని, కంటికి రెప్పలా కాపాడుకున్న గొర్రె పిల్లలు కళ్ళముందే విగద జీవులయ్యాయని, ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారాన్ని అందించే విధంగా చూడాలని గొర్రెల కాపరులు విజ్ఞప్తి చేశారు.

## ఆర్డిటి సేవలు మరువలేనివి



తనకల్లు, మేజర్ న్యూస్ :ఉమ్మడి అనంతపురంలో జిల్లాలో ఆర్డిటి చేస్తున్న సేవలు మరువలేని వని.. అలాంటి ఆర్డిటి సంస్థను కాపాడు కోవాలని సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు మండ్లిపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ విద్య, వైద్య, క్రీడా రంగాలలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది. జిల్లా లో పేదరిక నిర్మూలన సంస్థ చేస్తున్న సేవలు వెలకట్టలేనిదన్నారు. ప్రత్యేకించి జిల్లా వ్యాప్తంగా ఎందరో నిరుపేదలకు ఉచితంగా ఇళ్లు కట్టించి ఇవ్వడంతో పాటు, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశార న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎఫ్‌సిఆర్ఏ ను పునరుద్ధరించి ఆర్డిటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వేణుగో పాల్, రమేష్, వెంకటరమణ, పద్మజ, బాబయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్న అన్నదానం మహా గొప్ప కార్యక్రమం



నార్పల,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదానం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 83వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాల కన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్ .ఓబులేసు,యం.వి సుబ్బయ్య, గంగాధర్, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన కూడేరు పి.ఎస్ మహిళా హోంగార్డుకు ఘనంగా సన్మానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సుదీర్ఘ కాలంగా జిల్లా పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన కూడేరు పోలీసు స్టేషన్ మహిళా హోంగార్డు కృష్ణవేణిను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈరోజు ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ తన ఛేంబర్లో పూలమాల, శాలువలతో ఆమెను సత్కరించారు. జిల్లా పోలీసు శాఖకు అనుబంధంగా హోంగార్డు విధుల్లో చేరి మంచి సేవలు అందించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్డ్ అయ్యాక శేష జీవితం సుఖమయంగా ఉండాలని... సంతోషంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఎస్ఐ జాఫర్, ఏఆర్ఎస్ఐ లు, సాటి హోంగార్డులు, పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణి



నార్పల,మేజర్ న్యూస్ :వ్యవసాయ కార్మిక సంఘం మరియు జిల్లా అధ్యక్షుడు ఎస్ సూరి ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్లూరు మండలం నారాయణరెడ్డిపల్లి, కడవకల్లు గ్రామంలో కూలీలకు మజ్జిగ పంపిణి చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దయ్య,ఆదినారాయణ,భాస్కర్ రెడ్డి, రామాంజల్ రెడ్డి,సుబ్బరాయుడు, నారాయణరెడ్డి, ఉపాధిహామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు



కదిరి, మేజర్ న్యూస్: కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పదో వార్డు కౌన్సిలర్ దిల్షాదున్నీ సా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్లుగా సుధారాణి, రాజశేఖరాచారిలు కౌన్సిలర్లు ఎన్నుకోవడం జరిగింది. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను కలిశారు. చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు ఎమ్మెల్యే కందికుంటకు పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ నూతన పాలక మండలి మున్సిపాల్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని, ప్రజా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని చైర్మన్‌కు సూచించారు. తనవంతుగా మున్సిపాల్టీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కెఎస్ బహావుద్దీన్, బాబయ్య, కౌన్సిలర్ మహబూబ్‌బాషా, ఇతర నాయకులు ఉన్నారు.

## దత్త పాదకా క్షేత్రంలో శ్రీ భగవద్గీత శ్లోక స్మరణ పోటీలు

పామిడి. మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో మంగళవారం, బహుళ అష్టమిపూజ్యశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ 83వ జన్మదినాన్ని పురస్కరించుకొని,శ్రీ భగవద్గీత శ్లోక స్మరణ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, 1వ, తరగతి నుండి 10వ, తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం మూడు విబాగాల్లో తరగతుల వారీగా శ్రీ భగవద్గీత 12వ, అధ్యాయంలోని శ్లోకలు విద్యార్థుల్లో భక్తి భావం, సంస్కృతి పట్ల అవగాహన, శ్రీమద్భగవద్గీతపై ఆసక్తిని పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకొని నిర్వహించబడతాయని, ప్రతీ తరగతిలో నుండీ ఇద్దరు విజేతలకు బహుమతులు పూజ్యశ్రీ అప్పాజీ వారి జన్మదినమున 26-05-2025 రోజున ఇవ్వబడతాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం ఆరోజున మహా మంగళహారతి అనంతరం అన్నదానం, ప్రసాదాల కార్యక్ర ్మం జరుగుతుందన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి, భక్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొనవలసిందిగా శ్రీ గురు దత్త సేవా సమితి ఆహ్వానం తెలిపారు.



# ఉత్తమ ప్రతిభ చాటి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

### - వాల్మీకి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవంలో వక్తలు పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రాథమిక స్థాయి నుండి వాల్మీకి/బోయ సామాజికవర్గం విద్యార్థులు నిరంతర శ్రమ, కఠోర దీక్షతో విద్యాభ్యాసం సాగిస్తూ ప్రతిభను చాటి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. కాల్వ శ్రీనివాసులు గారు తాను వ్యక్తిగతంగా ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ట్యాబులను పంపిణీ చేయడం జరిగింది. వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.సీ. అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి ఎ. చైతన్యకుమార్, కోశాధికారి జి. పవన్ కుమార్ ఆధ్వర్యంలో 2024-25 పది, ఇంటర్మీడియట్ లో ప్రతిభతో అత్యుత్తమ మార్కులు సాధించిన 450 మంది వాల్మీకి సామాజికవర్గం విద్యార్థులకు సోమవారం నాడు రుద్రంపేట వాల్మీకి కళ్యాణమంటపంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ముఖ్యఅతిథులుగా అనంతపురం రూరల్ డి.ఎస్.పి వెంకటేశులు, పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య,రిటైర్డ్ డీఎఫ్ఓ ఆదినారాయణ, మాజీ ఏడి సిసి చైర్మన్ వీరాంజనేయులు, తలారి ఆదినారాయణ, ఎంఈఓ వాణీదేవి, అమరావతి ఆసుపత్రి ఎండీ అంకె ముత్యాలు, మాజీ సీఈఓ ఈశ్వరయ్య, నాగభూషణం జిల్లా,మండల స్థాయి వాల్మీకి నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన దాదాపు 2000 మందికి భోజనాలను ఏర్పాటు చేసిన ఊరికే బెంగళూరు వాస్తవ్యులు సురేంద్ర బి. యస్‌ని అందరూ



అభినందించడం జరిగింది.వక్తలు మాట్లాడుతూ పవిత్ర రామాయణ ఇతిహాసాన్ని భరత జాతికి అందించిన వాల్మీకి వారసులుగా చెప్పుకునేలా విద్య పట్ల ఆసక్తిని పెంచుకుని ఉన్నత విద్యావంతులుగా రాణించాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేరేలా పట్టుదల, ఏకాగ్రతతో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. వాల్మీకి ఉద్యోగుల సంక్షే మ సంఘం జిల్లాలో విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా రూపకల్పన చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాజు, వాల్మీకి జేఏసీ రాష్ట్ర నాయకులు కొండ పల్లి అక్కులప్ప, వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య, శంకర నారాయణ,ఈశ్వరయ్య, దాదులూరయ్య, రామాంజనేయులు, నాగరాజు, సంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీగా గజ్జల సోమశేఖర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండల పరిషత్ అధ్యక్షులుగా వేపరాల ఎంపిటిసి గజ్జల సోమశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు ప్రొసీడింగ్ ఆఫీసర్ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంపీపీ ఎన్నిక నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఎంపీ టీసీలు సోమశేఖర్ రెడ్డిని ఎంపీపీగా బలపరుస్తూ ఆమోదం తెలపడంతో ఎంపీపీగా ఎన్నికైనట్లు ప్రొసిడింగ్ అధికారి పేర్కొన్నారు. అనంతరం అధికారి నియామక పత్రాన్ని సోమశేఖర్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆశీస్సులతో, గాండ్ల పెంట మండల సీనియ ర్ నాయకులు సహకా రంతో తాను ఎంపీపీగా ఎందుకు రావడం జరిగిందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఎంపీపీగా బలపరిచిన ఎంపీటీసీలకు, పార్టీ కోసం తాను చేసిన సేవను గుర్తిస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తనకు ఈ అవకాశం కల్పించా రని ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే సీనియర్ నాయకులు అప్పి రెడ్డి వెంకటరామిరెడ్డి సహకారంతో ముందుకు వెళ్తానని, మండల అభివృద్ధి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. అనంత



రం ఎంపీపీని పలువురు పూలమా లలు వేసి సన్మానిం చారు. కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, డ్రమ్స్ వాయిద్యాలు నడుమ ఎంపీపీని ప్రజలు స్వాగతం పలికారు. కార్య క్రమంలో ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, తాసిల్దార్ బాబురావు, ఆర్ఐ అశోక్, చక్రవర్తి, టిడిపి మండల కన్వీనర్ కొండయ్య, సర్పంచ్ లు రహం తుల్లా, శివప్ప నాయుడు, చంద్ర, సిద్ధారెడ్డి ,మాజీ సర్పంచ్ లు గొడ్డువె లగల ప్రసాద్ , కాకర్ల రవీంద్రారెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడుకేశవరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ సమీవుల్లా, జనసేన నాయకురాలు సత్యవతమ్మ, బూత్ కన్వీనర్ కృష్ణ నాయక్, రామానుజులు రెడ్డి, నరసింహులు ,అక్రమ్, సికిందర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో సేవా కార్యక్రమం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పీడత జననేత పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కమిటీ, ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి సిద్ధరాంపురం రోడ్డు గుంతలు పూడ్చుడం శ్రమదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శ్రమదాన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ముఖ్య



అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ కష్టజీవుల రాజ్యం రావాలని దున్నేవారికి భూమి కోసం కూడు,గుడ్డు, నీడ ప్రజలందరికి చెందాలని అనేక ఉద్యమాలు నడిపారన్నారు. దోపిడీ వ్యవస్థ పోయి కష్టజీవుల రాజ్యం కోసం కమ్యూనిస్టు పార్టీ లో చేరి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగింది. పాలకుల విధానాల పట్ల జరుగుతున్న దోపిడీ వివక్షత అంటరానితనం పై పోరాటం చేశారు. 1964లో సిపిఎం గా ఏర్పడి జాతీయ ప్రథమ ప్రధాన కార్యదర్శిగా పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు కష్టజీవుల సమస్యలపై పార్లమెంటులోనూ అసెంబ్లీలోనూ గల మెత్తారు. పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో శ్రమదాన కార్యక్రమాన్ని, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆర్ కుల్లాయప్ప మండల నాయకులు వి.శివారెడ్డి డి శ్రీనివాసులు సి నాగేంద్ర పుల్లయ్య నెట్టికంటయ్య ఎర్ర కొండప్ప వెంకట కొండ, సుబ్రహ్మణ్యం నాగరాజు చెన్నప్ప, నాగలింగమయ్య మహమ్మద్ రఫీ నడిపక్క వెంకట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**-వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ తల్లికి వందనం..**



**రామగిరి మేజర్ న్యూస్** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు సోమవారం అనగానే పల్లి మండలంలోని బాలే పాల్యం నెమలివరం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించారు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి రోడ్డు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు ఎన్నికల ముందు గ్రామానికి రోడ్డు వేస్తానని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం రెండు కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మించామని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మరోవైపు ఎన్నికలు ముందే ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించేది లేదని కచ్చితంగా హామీలు త్వరలో నెరవేరుస్తామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతులకు అందజేస్తామన్నారు అలాగే తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా వారికి 15 వేల రూపాయల ప్రకారం సాయం అందుతుందని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా..

**-ఎంపీపీ ఎన్నికకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ యంత్రాంగం**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలో సోమవారం జరగాల్సిన ఎంపీపీ ఎన్నిక మరొక్కసారి వాయిదా పడింది అని ఎన్నికల అధికారి సంజీవయ్య తెలియజేశారు. ఎన్నికల అధికారి సంజీవయ్య మాట్లాడుతూ సోమవారం జరుగుతున్న ఎంపీపీ ఎన్నికలకు ముగ్గురు పురుషుల అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు మహిళ అభ్యర్థులు ఎవరు హాజరుకానందున ఎంపీపీ ఎన్నిక వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇటీవలే ఎంపీపీ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో తాజాగా వచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ దృష్ట్యా శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మొత్తంగా 238 మంది పోలీస్ సిబ్బంది నియమించబడి ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో భద్రతా చర్యలు తీసుకోబడ్డాయి అని ఆయన తెలిపారు.

## 5వ సచివాలయానికి సామగ్రి అందజేత



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 5వవార్డు సచివాలయానికి 7వ వార్డు టీడీపీ నాయకులు బాలం మల్లికార్జున సోమవారం సామాగ్రిని ఏర్పాటు చేశారు. బాలం మల్లికార్జున తన సొంత ఖర్చు రూ. 3వేలు విలువ చేసే ఏ4 సైజు పేపర్ బ్యాండిల్స్, ఫైల్ ర్యాకర్స్, పెన్నులు, నోట్బుక్స్ తదితర సామాగ్రిని సచివాలయ సిబ్బందికి అందజేశారు. దీంతో సచివాలయ సిబ్బంది టీడీపీ నాయకుడికి కృతజ్ఞత లు తెలిపారు.

# మినీ మహానాడుకు ప్రతి ఒక్కరూ తరలిరండి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ శాసనసభ్యులు మంత్రి సవితమ్మ సూచనల మేరకు వివిధ మండలాల తెదేపా కన్వీనర్లు, తెదేపా నాయకులు సోమవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి మే నెలలో మొదలు 27, 28, 29వ తేదీలలో రాష్ట్రస్థాయి తెదేపా మహానాడు మహాసభ ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా నియోజకవర్గస్థాయి మహానాడు, జిల్లా స్థాయి మహానాడు సమావేశాలు ఉంటాయి. అందులో భాగంగా పెనుకొండ నియోజకవర్గంలో 21వ తేదీన ఉదయం 11 గంటల నుంచి 4 గంటల వరకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశంలో వివిధ తీర్మానాలను రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుంది. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో 24వ తేదీన జిల్లా మినీ మహానాడు సమావేశాలు ఉంటాయి.

పెనుకొండ నియోజకవర్గంలో మినీ మహానాడు 21వ తేదీన ఉదయం 11.00 గంటలకు పెనుకొండ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ అధ్యక్షతన నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ పరిశీలకులు, పార్టీ ప్రతినిధులతో పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం, మడకసిరా రోడ్డు, పెనుకొండలో నిర్వహించనున్నట్లు కన్వీనర్లు పేర్కొన్నారు. ఈ మినీ మహానాడుకు పెనుకొండ నియోజకవర్గానికి చెందిన పెనుకొండ, సోమందేపల్లి, రోద్దం, గోరంట్ల, పరిగి మండలాల నుండి తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, సిద్ద లింగప్ప, గోవిందరెడ్డి,నాయకులు నాగలూరు నారాయణస్వామి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, పాలడుగు చంద్ర, బాబుల్ రెడ్డి, సాయి ప్రసాద్, రేపటి సుబ్రహ్మణ్యం, చంద్రకాంతమ్మ, మావటూరు గోపాల్, నారాయణ నాయక్, పులుగురు శ్రీనివాసులు, కురుబ నంజుండ, అంజి నాయక్, రాజేంద్ర ప్రసాద్, బోయ రాము, సోము, అంజేనాయక్, మల్లికార్జున, వెంకటలక్ష్మి, ప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

**- డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**



**చెన్నే కొత్తపల్లి, మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని ఎక్స్చేంజ్ స్టేషన్ తనిఖీ చేసి, స్టేషన్ రికార్డులను పరిశీలించి ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారాయి నిర్మూలనకు తగు చర్యలు చేపట్టాలని సారాయి పాత నేరస్తుల మీద నిఘా పెంచాలని మరియు కర్ణాటక మద్యం కూడా స్టేషన్ పరిధిలో రవాణా కాకుండా అమ్మకోకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వారిపై ప్రత్యేక నిఘా మరింతగా పెంచాలని తెలియజేశారు. అదేవిధంగా మద్యం షాపులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మినచో వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ తనిఖీలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ అనంతపురం వారు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా యాత్ర



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** దేశంలో పెహల్గావ్ లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర మూకలు 27మంది యాత్రికులను అతి కిరాతకంగా హత్య చేసారు. అందుకు ప్రతిఫలంగా భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అంత వధించారని అందుకు విజయవంతంగా భారత సైన్యానికి సంఘీభా వంగా సోమందేపల్లిలో తిరంగా యాత్ర ర్యాలీని ఎన్టీఆర్ సర్కిల్ మీద అంబేద్కర్ సర్కిల్ వాల్మీకి సర్కిల్ మెయిన్ బజార్ తదితర వీధుల గుండా ర్యాలీ చేపట్టి పాకిస్తాన్ డౌన్ డౌన్, జై జవాన్, మురళి నాయక్ అమర్ హాయ్ అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, జనసేన నాయకులు నాగరాజు, గంగాధర, బిజెపి నాయకులు మంజునాథ్, సోమశేఖర్, అమర్నాథ్, శ్రీనివాసులు, ఆకుల రమణ, ఆనంద్, అశ్వర్థ నారాయణ, మైలార్ యాదవ్, నాగరాజు, సూరి, ఉత్తప్ప, చిరంజీవి, హరే కృష్ణ, శివ శంకరప్ప, ప్రసాద్, ప్రకాష్, మురళి, తదితర కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎర్రిస్వామిరెడ్డి ఎల్లికేపురం 26వ వార్డు తెలుగుదేశం కుటుంబ సభ్యులైన బోయ బలప్ప అనారోగ్య కారణంగా అకాల మరణం చెందాడు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు టైలర్ గోపాల మట్టి ఖర్చులకు గాను ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసింహులు, నాగంజి, రషీద్ ఖాన్, షఫీ, వంశీ, ఉపేంద్ర, బాలకృష్ణ, నాగేంద్ర, చికెన్ నాగేంద్ర, వెంకటరాముడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వైసిపి నాయకులు, యువకులు సోమవారము ఘనంగా చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా, సోమందేపల్లి మండల చరణ్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో సోమందేపల్లి లోని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వైయస్సార్ సర్కిల్ నందు మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకుల చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసే జన్మదిన శుభాకాంక్షలు ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం చరణ్ అన్న యువ సైన్యం, మండల యువకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సోమవారం తన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమిలినేని సురేంద్రబాబు, వారి కుటుంబ సభ్యుల పేరు మీద అర్చకులు మయూరం బాలాజీ చార్యులు విశిష్ట పూజలు నిర్వహించారు. ఆయనకు స్వామి ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామి శ్వేత వస్త్రంతో అర్చకులు అమిలినేని సత్కరించి, ఆయనకు శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆలయ అభివృద్ధి వివరాలను ఆలయ ఈవో సాకే రమేష్ బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, తెదేపా నాయకులు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్, ప్రొహిబిషన్ స్టేషన్ తనిఖీ

**- అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ధర్మవరం ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ను అనంతపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నవోదయం 2.0 విజయవంతం చేయడం కొరకు విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నాటు సారాయి ను పూర్తిగా తొలగించుటకు అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. దీర్ఘకాలిక కేసులను త్వరితంగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల పరిరక్షణార్థం ఉద్యమాలే శరణ్యం

## – ఎస్‌టీయు జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్ రెడ్డి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపడుతున్న పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో అశాస్త్రీయంగా ఉందని తక్షణం ఆపాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రాథమిక విద్య వ్యవస్థకు 117 జీవో పెను సవాల్ గా మారిందనీ, జీవోను రద్దు చేసి మెరుగైన విద్యను దేవస్థానం తీసుకొస్తామని కూటమి ప్రభుత్వం పేర్కొందన్నారు. తొమ్మిది రకాల పాఠశాలలతో అడ్డగోలుగా పాఠశాల ను విధించి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది అని ఆరోపించారు. ఉద్యోగులు మేధావులు సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలతో అడ్డగోలుగా పాఠశాలను విభజించి పల్లె బడులను ప్రశ్నార్థకం చేస్తుందని విమర్శించారు. 6,7,8 వ తరగతుల విద్యా బోధనకు ప్రతి సబ్జెక్టు కు టీచర్లు కేటాయించాలని తెలిపారు. జీవో నెంబర్ మూడు రద్దుచేసి అసంబద్ధాలను తొలగించిన తర్వాతే ప్రభుత్వం ముందుకెళ్లాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి




కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని సిపిఎం కార్యాలయం నందు సోమవారం సిపిఎం నాయకులు, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కదిరి పట్టణ కార్యదర్శి జి ఎల్ నరసింహులు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో సుందరయ్య ప్రముఖ పాత్ర పోషించారన్నారు. పార్లమెంటు సభ్యుడిగా, శాసనసభ్యుడిగా నిరాడంబరంగా, నిబద్ధత గల ప్రజాప్రతినిధిగా పని పని చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబ్ జాన్, రామ్మోహన్, శివ, శాంతి బాయి, మున్ని, లక్ష్మీబాయి, జయశ్రీ, మహబూబ్ జాన్, సుధాకర్ రెడ్డి, ఫాజిల్, రఫీ, ఉదయ్ పాల్గొన్నారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు సోమ వారం సిపిఎం నాయకులు, రైతు సంఘం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. నాయకులు ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి ఎం శివన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం శివన్న, రైతు సంఘం రమణ, సిఐటియు ఒంటెద్దు వేమన్న, వ్యవసాయ కార్మిక సంఘం వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ల ఆవిష్కరణ



కదిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి తాలూకా కార్యవర్గ సభ్యుల సమావేశం సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా ముందు నిర్వహిం చారు. జూన్ నెల 5న విజయవాడ లో జరగబోయే కౌన్సిల్ సమావేశంకు సంబంధించిన గోడ పత్రికలు ( పోస్టర్లు) ఆవిష్కరించారు. సమావేశంలో విజయవాడలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని తీర్మానించారు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు ఫకృద్దీన్, గౌరవాధ్యక్షులు ఆత్మారెడ్డి , అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ హుస్సేన్ ఖాన్, డాక్టర్ నాగేంద్ర నాయక్ , తాలూకా సెక్రటరీ నాగమణి , ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయసం హరిప్రసాద్, ట్రెజరర్ చిన్నయ్య శెట్టి, సుధాకర్, ఉపేంద్ర రెడ్డి, గోపి నాయక్, దేవల నాయక్, ప్రసన్న, రాంప్రసాద్, శ్రీనివాసులు, బాబా వలి తదితరులు పాల్గొన్నారు.

# శోకసంద్రంలో వైఎస్ఆర్సిపి నాయకుడి కుటుంబం

## – కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డీసీఎం ఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి



తాడిమర్రి మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ మండల నాయకులు సత్యనారాయణ బ్రెయిన్ వ్యాధితో మృతి చెందారు. ఈ విషాదకర లతో సత్యనారాయణ కుటుంబం శోకసంద్రంలో ఈ నేపథ్యంలో అది డిసిఎం చంద్రశేఖర్ రెడ్డి సోమ వారం పరామర్శించారు. సత్యనారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు సత్యనారాయణ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన కుటుంబానికి అంటగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు సత్యనారాయణ అభిమానులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే కందికుంట

## – అండగా నిలిచిన కార్యకర్తలకు పదవులు అప్పగింత – ఎమ్మెల్యే కందికుంట పట్ల ప్రశంసలు కురిపిస్తున్న కార్యకర్తలు

**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గంలో కష్ట కాలంలో తన వెంట నడిచిన కార్యకర్తలు, నాయకులకు ఆదుకొంటామని.. పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ కోసం కష్టపడిన వారిందరికీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నేడు అండగా నిలుస్తూ పదవులు ఇస్తున్నారు. కదిరి నియోజకవర్గంలో అత్యధిక సార్లు పోటీ చేసిన నాయకుడిగా, తెదేపా తరపున రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపొంది నేడు కదిరి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు 25 సంవత్సరాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ నమ్ముకొని వెంట నడిచిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ఎమ్మెల్యే ఆదుకోవడం జరుగుతోంది. తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్యకర్తలకు న్యాయం చేయడం జరుగుతోంది. ఇతర పార్టీల నుంచి పార్టీలోకి వలస వచ్చినా కూడా తన వెంట నడిచిన వారికి మొదటగా న్యాయం చేస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగానే కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా దిల్షాదున్నీసా ఎన్నిక అంటూ పలువురు తెదేపా నాయకులు పేర్కొంటున్నారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ భర్త కె.ఎస్. బహావుద్దీన్ ఎమ్మెల్యే కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన కె.ఎస్. బహావుద్దీన్ సతీమణికి నేడు మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం కల్పించారు. అలాగే వైస్ చైర్మన్ల ఎన్నికలోనూ పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి, వారికి సైతం ఎమ్మెల్యే వైవస్ చైర్మన్లుగా నియమించారు. పార్టీలోకి ఎంత మంది వచ్చినా చేరినా కూడా పార్టీ కోసం కృషి చేసిన వారికి ఎమ్మెల్యే తప్పకుండా ఆదుకొంటారని ఉదాహరణే చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక అంటూ పలువురు కార్యకర్తలు పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ నాయకులు, కార్యకర్తల సంక్షేమానికి ఎమ్మెల్యే కందికుంట కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే వెంట నడిచే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తారూ.. మా ఎమ్మెల్యేనే మాకు అండ.. కార్యకర్తలు ఎమ్మెల్యే పై తమ అభిమానాన్ని చాటుకోవడం జరుగుతోంది.



# పరిగిలో ఘనంగా తిరంగా ర్యాలీ

పరిగి మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం పరిగిలో తిరంగా ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమాని మండలంలోని కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొన్నారు .ఆపరేషన్ సింధూర విజయోత్సవం సందర్భంగా భారత సైనికులకు సంఘీభావంగా ఇండియాన్ గార్మెంట్స్ నుండి పైడేటి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ.. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్లు ఈ భూమ్మీద ఉండకూడదనే ఆపరేషన్ సిందూర్ చేపట్టారని ఆయన తెలిపారు. ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ అని కొనియాడారు. త్రివర్ణ పతాక రూపశిల్పి ఆంధ్రప్రద్దేశ్ వారేనని గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ సేవలు ఎప్పటికీ భారతదేశం గుర్తుపెట్టుకొంటుంది. పాకిస్థాన్ కుట్రలు కుతంత్రాలు భారతదేశాన్ని ఏం చేయలేవని ధీమా వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని తుదముట్టించాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలను మోదీ తీసుకుంటారని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ భారతదేశంలో పాకిస్తాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని తెలిపారు. భారత సైన్యం విజయం సాధించడంపై జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి ,కార్తీక్ ,108మూర్తి ,సంపత్ మూర్తి, నరసింహప్ప, హనుమయ్య, చంద్ర, శివ, అశ్వత్థ ,రజిని, మాజీ జెడ్పిటిసి సూరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ కిసాన్ మోర్చా గ్రామ పంచాయతీ కమిటీ రాయలసీమ ఇన్చార్జ్‌గా చింతా శరత్‌కుమార్ రెడ్డి



కదిరి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా గ్రామ పంచాయతీ కమిటీ రాయలసీమ ఇన్ఛార్జ్ గా చింతా శరత్ కుమార్ రెడ్డికి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నే వారికి చింత శరత్ కుమార్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పదవిలో ఉన్న ప్పటి నుంచి రైతుల బాగోగులు నా ధ్యేయంగా తీసుకుని, గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి రైతుల సమస్య లను గుర్తించి,అవి వెంటనే ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి కిసాన్ సన్మాన్ నిధి సహా అనేక రైతు సంక్షేమ పథకాలు,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న పథకాలను, గ్రామ స్థాయిలో ప్రతి రైతుకు చేరవేయడానికి ఈ కమిటీల ద్వారా కృషి చేస్తానని, కమిటీలు రైతులకు పథకాలపై అవగాహన కల్పించడమే కాక, రైతాంగాన్ని చిన్నచూపు చూసే అధికారులపై చర్యలు తీసుకునేలా ప్రాధాన్యం ఇస్తామన్నారు. ైతులకు అండగా నిలబడే నా ప్రయాణంలో ప్రతి ఒక్కరి సహకారం అభ్యర్థిస్తున్నానన్నారు.

# అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవాలని ఫిర్యాదు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఈ ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి వీరాంజనేయులు తహసీల్దార్ అనంతచారికి వినతి పత్రం అందజేశారు. అక్రమంగా మట్టిని తవ్వడం ద్వారా పచ్చని కొండలు, కుంటలు పచ్చని సంపద హరించిపో తుందని, అలాగే పర్యావరణం దెబ్బతింటుందని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు స్పందించి వెంటనే అక్రమంగా తరలిస్తున్న మట్టిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట రమణ, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

# శోకసంద్రంలో మునిగిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన విశ్వనాథ్

తాడిమర్రి ,మేజర్ న్యూస్ : విషాదకరమైన సంఘటనలో, ప్రియమైన స్నేహితుడు సత్యనారాయణ ను కోల్పోయిన దుఃఖంలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి మరో స్నేహితుడు విశ్వనాథ్ మానవత్వం చాటుకున్నారు. మరణించిన తన స్నేహితుడి అంతిమ సంస్కారాల కోసం రూప ?10,000 ఆర్థిక సహాయం అందజేసి గొప్ప మనసును చాటుకున్నారు. ఎకపాదంపల్లి విశ్వనాథ్ స్నేహితుల మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఉదారతను స్నేహితులు, కుటుంబ సభ్యులు కొనియాడుతున్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి : కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 206 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణ రెడ్డి, డిఆర్డిఎ పిడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా



ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి మొక్కలు ఎన్ని అవసరము జాబితాని సిద్ధం చేసి ఆయా హెచ్ఓడి లు జిల్లా అటవీ శాఖ అధికారికి పంపాలన్నారు. ఎంపీడీవోలకు, ఈఓపిఆర్డి లకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు.

# పార్టీ కోసం సమిష్టిగా పని చేయండి

**- కార్యకర్తలకు ఎమ్మెల్యే కందికుంట సూచన**

**- ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లండి**



కదిరి రూరల్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని కార్యకర్తలు నాయకులు ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. సోమవారం పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు కదిరి రూరల్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఆదుకో వడం జరుగుతుందని వివరించారు. కార్యకర్తలు సమిష్టిగా పార్టీ కోసం పనిచేయాలని, గ్రామాలలో పార్టీని మరింత పటిష్టం చేయాల్సిన సూచించారు. కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉండడంతో పాటు వారికి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెన్నకేశవులు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పెన్నహోబిలం క్షేత్రంలో... కనుల పండువగా శ్రీవారి చక్ర స్నానం

**- సందడి సందడిగా వసంతోత్సవం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారికి చక్ర స్నానం శాస్త్రోక్తంగా, కనుల పండువగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు బహుళ సప్తమి సోమవారం వేకువజామునే స్వామివారికి సుప్రభాత సేవలో భాగంగా మహాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం ఉదయం 10గంటలకు లక్ష్మీ అమ్మవారి ఆస్థాన మండపం నందు అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండురావు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారికి, శ్రీ సుదర్శన చక్రానికి పసుపు, కుంకుమ కలిపిన పవిత్ర జలంతో చక్రస్నానం, అవబృత స్నానం, లఘు సంప్రోక్షణ నిర్వహించారు. తదుపరి అర్చకులు పవిత్ర జలాలను భక్తజనంపై చల్లి, సందడి సందడిగా వసంతోత్సవంలో పాత్రులైనారు. పల్లకి మోసిన బోయలు ఒకరిపై ఒకరు రంగు నీళ్లు చల్లుకున్నారు. శ్రీవారి చక్రస్నానాన్ని వీక్షించిన సమస్త భక్తజనం స్వామికి భక్తి పునీతులైనారు. తదనంతరం భాజా భజంత్రీల నడుమ ఉత్సవమూర్తులను ఆలయానికి చేర్చి అక్కడ స్వామివారికి ఆరాధన, మంగళ హారతి నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల ఆధ్వర్యంలో అర్చకులు ధ్వజ అవరోహణం, రాత్రి స్వామివారి శయయోత్సవం శాస్త్రవేత్తంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్ భక్తజనం పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కారం చూపాలి..

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం కు వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని. పెండింగ్లో ఉంచరాదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని సూచించారు. అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో 72 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సంస్థను కాపాడుకోవాలని జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ



నార్పుల,మేజర్ న్యూస్ :నార్పుల మండల కేంద్రంలో ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కమిటీ సేవ్ ఆర్డీటీ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం రెవెన్యూ అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను వారు అందించారు. అనంతపురం జిల్లాలో పేద,బడుగు, బలహీన వర్గాలకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఏన్నో సేవలు అందిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, సేవ్ ఆర్డీటీ జేఏసీ కన్వీనర్ దుర్గం రామాంజనేయులు, కో కన్వీనర్ రంగాపురం పుల్లప్ప, కమిటీ సభ్యులు శివయ్య, సుధాకర, గంగాధర, సూర్యనారాయణ, ఎర్రన్న, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి : ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లావ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధి లో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులు విచారించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ఆస్తి తగాదాలు, భార్యాభర్తల గొడవలు, ఉద్యోగాల పేరుతో మోసాలు ఆన్లైన్ మోసాలు, తదితర సమస్యలపై 70 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి,, సిఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో చిరుత మృతి..



రొళ్ల మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గం రొళ్ల మండల పరిధిలో గల గుడ్డగుర్కి గ్రామానికి చేరువలో ఉన్న కొండపైకి గొర్రెలను మేతకు తీసుకెళ్లిన కాపర్లకు కొండపైన దుర్వాసన రావడంతో ఈ చుట్టూ ప్రక్కల ఏమైనా చనిపోయి ఉంటాయా అన్నా సందేహంతో వెతికారు. వారికి చిరుత మృతదేహం కనిపించింది వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో హుటాహుటిన అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం. అటవీ అధికారులు మాట్లాడుతూ..చిరుతకు ఆహారం దొరక్క ఆకలితో చనిపోయినట్లు ఆనవాళ్లు ఉన్నట్టు గుర్తించారు. ఈ చిరుత నాలుగు రోజుల క్రితం చనిపోయినట్లు అటవీ శాఖ అధికారులు తెలియజేశారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

**- సిపిఎం నాయకులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిపిఎం కార్యాల యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు భాషా, పెద్దన్న, మారుతి, రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ఆదర్శవంతమైన నాయకులలో అగ్రగామి పుచ్చలపల్లి సుందరయ్య అని, రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా వారిని అభిమానించేవారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులు ఉద్యమంలోనూ వెలుపలలుగా ఉన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో సైతం యవ్వనములో ఉన్నత విలువలు పాటించి నెహ్రూ లాంటి వారి అభిమానాన్ని సైతం చురుగున్న మహా వ్యక్తి అని అంతేకాకుండా రాజకీయంగా విభేదించే వారిని సైతం ఆయన గౌరవించే వారిని తెలిపారు. నిబద్ధత కలిగిన అసాధారణ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, పోరాట విలువల్లో నుంచి సుందరయ్య లాంటి మహనీయులు రాజకీయాల్లో అడుగుపెట్టడం జరిగిందని తెలిపారు. సమాజం కోసం త్యాగం చేయడం, ప్రజల పట్ల నమ్రత, నమ్మకం, పోరాటాల పట్ల నిబద్ధత, మార్క్సిస్ట్ సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసము గల ఆయన వ్యక్తిత్వం రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. నేడు వారు మన ముందు లేకపోయినా వారు నిర్మించిన ఉద్యమం, చూపించిన బాట, నెలకొల్పిన విలువలు సజీవంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, ఆదినారాయణ, వెంకటస్వామి, నారాయణస్వామి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళులు

**- సిపిఎం, ప్రజాసంఘాలు**




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగప్ప అధ్యక్షతన జోహార్ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, సాధిస్తాం పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను, కొనసాగిస్తాం ఇళ్ల స్థలాలు, భూ పోరాటాలను అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ తమ్ముడు పుచ్చలపల్లి సుందరయ్య ఉన్నత వర్గాల్లో భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ తన జీవితకాలం తుది శ్వాస వరకు దళితులు పేదలు గిరిజనులు వ్యవసాయ కూలీలు రైతుల కోసం పోరాటాన్ని కొనసాగించాడు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకులు ముఖ్యుడు, నిస్వార్థపరుడు, నిరాడంబరుడు, వారసత్వంతో వచ్చిన సొంత ఆస్తులను సైతం పార్టీ అభివృద్ధి కోసం ఉపయోగించాడు. ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమాలు నిర్మించాడని, అంటరానితనం కుల వివక్ష నిర్మూలనకై తన ఇంటి నుండే పోరాటాన్ని కొనసాగించాడు. పార్టీ ఆస్తి అంటే కార్యకర్తల పెరుగుదల అని నమ్మిన సిద్ధాంతకర్త. ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్ , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బెస్త కిష్టప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ, రవి, ఆవాజ్ మండల నాయకులు మాబు, కెవిపిఎస్ మండల కార్యదర్శి తుంగోడు వెంకటేష్, మండల అధ్యక్షులు గోవిందప్ప, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు ఈడిగ నాగరాజు, పటాకుల శీనా, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు మీసాల ఆంజనేయులు, లక్ష్మీదేవి, స్థానికులు నాగరాజు, ఆనందప్ప, విశ్వనాథ్, రెహమాన్, షాంషీర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**- జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పిలుపు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా సిపిఐ మాహా సభలు జులై 25, 26, 27 తేదీల్లో సిపిఐ మహాసభలను నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పేర్కొన్నారు. సోమవారం సిపిఐ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో జాఫర్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కమ్యూనిస్టు పార్టీ స్థాపించిందన్నారు. అనేకమంది త్యాగాలతో పునీతమైన ఎర్రజెండా పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ 1936 అనంత జిల్లాలో ఐదు కల్లు సదాశివ , నీలం రాజశేఖర్ రెడ్డి, బికె ఆదినారాయణ రెడ్డి స్వాతంత్ర సమర యోధులు కమ్యూనిస్టు వ్యవస్థను స్థాపిం చడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు వేల ఎకరాల బంజరు, మిగులు భూములు భూస్వాముల కబ్జాలో ఉన్న భూములను పంచి పెట్టడం జరిగిందన్నారు. ఆదివారం జరిగిన చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన కౌన్సిల్ సమా వేశంలో జిల్లా సమస్యల పట్ల కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింద న్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూలైలో నిర్వహిస్తున్న మహాసభల్లో హంద్రీనీవా నీటి జలాల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలను అనంత జిల్లాలో ఉన్నటువంటి మేధావులు, అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తులు సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి, బి కేశవరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు వై. ఎల్ రామాంజనేయులు పాల్గొన్నారు.



# నేడే మెగా రక్తదాన శిబిరం

**- తారక్ చేయూత చారిటబుల్ ట్రస్ట్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణములో ఈ నెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తారక్ చేయుట చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు అంకె రామాంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తుకారాం, ముత్యాలు, రమేష్, నవ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరమును నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదు అని వారు తెలిపారు. ఇప్పటికే తారక్ చేయుట చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ మెగా రక్తదాన శిబిరంలో రక్తము ఇచ్చేందుకు అధిక సంఖ్యలో ప్రజలు ముందుకు రావాలని, ఈ శిబిరమును విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# 22న హనుమాన్ శోభాయాత్ర

**- విశ్వహిందూ పరిషత్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఈ నెల 22వ తేదీన హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ ఉగా కార్యదర్శి పులి చెర్ల వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ హనుమాన్ శోభాయాత్రను హిందూ ధర్మిక సంస్థలు, కుల సంఘ కమిటీలు, దేవాలయ కమిటీలు, భజన సంఘాలు, హిందూ బంధువులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంగముని, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ మురళీమోహన్ రెడ్డి, ప్రఖండ కార్యదర్శి రామానుజులు, ఆర్ఎస్ఎస్ కండ ఉపాధ్యాయ ప్రముఖ అన్నం అరవింద్, బండ్లపల్లి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్వోలకు రెండు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు

**- రిఫ్రెష్ కోర్సులు ప్రారంభించిన ఏ.ఆర్ డీఎస్పీ**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని పీఎస్వోలకు( గన్ మేన్ లు) రెండు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన రిఫ్రెష్ కోర్సులను ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి సోమవారం ప్రారంభిం చారు. రెండు రోజుల పాటు స్థానిక డి.టి.సి లో ఈ కోర్సులను నిర్వహించనున్నారు. ఫిట్ నెస్ , ముందస్తు జాగ్రత్తలు, డూస్ డోంట్స్ , వెపన్ పై పరిజ్ఞానం, ఫైరింగ్ , తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నారు. విజయవాడ ఐ ఎస్ డబ్ల్యు విభాగం నుండీ విచ్చేసిన ఆర్ ఐ శ్రీనివాసరావు తగు మెళకువలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు పీఎస్వోలు పాల్గొన్నారు.

# 90 శాతం సబ్సిడీతో విత్తనాలు అందజేయాలి

**- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీ. మల్లికార్జున**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత కరువు జిల్లాకు ఖరీఫ్ సీజన్లో 90 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు అందజేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీ .మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులందరూ ఖరీఫ్ సీజన్ కు సమాయత్తమవు తున్నారు అన్నారు. రైతుల దగ్గర గత పంట నష్టపోవడం వల్ల ఈ సంవత్సరం పెట్టుబడి డబ్బులు లేక ఇబ్బంది గురి అవుతున్నారు అన్నారు. బ్యాంకులు దగ్గర రెన్యువల్ కు పోతే అసలు, వడ్డీ కడితేనే రెన్యువల్ చేస్తామని చెప్పడం జరుగుతుం దన్నారు. రైతాంగం ప్రైవేటు వంటి వ్యాపారస్తులను ఆశ్రయించడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నార న్నారు. అన్ని బ్యాంకులకు సంబంధించి అసలు కట్టించుకొని రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ వారం రోజుల్లో ప్రారంభమవుతున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తుగా విత్తన సేకరణ సంబంధించి నిర్ణయం తీసుకోకపోవడం చాలా అన్యాయం అన్నారు. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అని రూ .20 వేలు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. రైతులకు ఇస్తున్న రూ. 20 వేలు మూడు దఫాలుగా ఇవ్వడం కంటే ఒకేసారి ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఖరీఫ్ సీజన్ కు ముందు ఒకే దఫాలో రైతులకు రూ. 20వేలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మెడికల్ కళాశాలలో

# విద్యార్థుల మెస్ బిల్లులు పక్కదోవ

- ఎంక్వయిరీ కమిటీలో బయట కళాశాల వారిని వేయకుండా సొంత కళాశాల వారిని వేసుకొని మేనేజ్ చేస్తున్న ప్రిన్సిపల్ - ఎంక్వైరీ కమిటీ వేసి పది రోజులైనా ఇంతవరకు నివేదిక అందలేదా??
- ఇంతవరకు పోలీస్ కంప్లైంట్ ఇవ్వని ప్రిన్సిపాల్ సిబ్బంది - పర్సనల్ అకౌంట్ కు జమ చేసిన డబ్బులు ఆ ఖాతా ఎవరిది అన్నది బయట పెట్టాలి
- మెడికల్ కళాశాలలో ప్రశ్నిస్తున్న వార్డెన్లను భయపెడుతున్న ప్రిన్సిపాల్ - మెస్ బిల్లులు చెల్లించుకుని 15 రోజులపాటు అన్నం సంవత్సరం నుండి స్నాక్స్ పెట్టకుండా ఉన్న మెడికల్ కళాశాల
- విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి, మెస్ బిల్లులు స్వాహా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- మెడికల్ కళాశాలలో ఇంత జరుగుతున్న పోలీసులకు ఎందుకు కంప్లైంట్ ఇవ్వలేదు? - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట ఆందోళన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు దాదాపు 20 లక్షలకు పైబడి స్వాహా చేసిన ఇంతవరకు పోలీసులకు కంప్లైంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ కరువు జిల్లాకు ఎంతో చరిత్ర కలిగి ఎంతో మంది విద్యార్థి నాయకుల ఉద్యమ ఫలితంగా జిల్లాకు వచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు స్వాహా చేయడం దారుణమని మండిపడ్డారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న తరుణంలో వాళ్లకు నచ్చిన ఆహారాన్ని తినడానికి ప్రతినెల ఒక్కొక్క విద్యార్థి 4000 రూపాయల నుంచి 6000 రూపాయల వరకు చెల్లించి మెస్ ఏర్పాటు చేసుకుంటున్నారు, విద్యార్థులు డబ్బులు చెల్లించడానికి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సపరేట్గా ఒక అకౌంటెంట్ ని ఏర్పాటు చేసి లావాదేవాలు చూస్తుండేవారు, అక్కడున్న అకౌంట్లో విషయంలో ఏమాత్రం తెలియకుండా అంతా తానై చూసుకుంటు న్నారు, విద్యార్థులకు గత కొన్ని రోజుల క్రితం మెస్ లో ఆహారం మరియు సంవత్సరం నుండి స్నాక్స్ అందకపోవడంతో విద్యార్థులు ప్రశ్నించారు విషయం వేలుగులోకి రావడంతో పూర్తిగా సమాచారం సేకరిస్తే విద్యార్థులు అకౌంటెంట్ కి డబ్బులు చెల్లించిన




అక్కడ పనిచేస్తున్న అకౌంటెంట్ తమ పర్సనల్ అకౌంట్ లోకి డబ్బులు వేపించుకొని కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో వాళ్లు సరుకులు నిలుపుదల చేశారు, అకౌంటెంట్ విద్యార్థుల నుండి డబ్బులు వేపిచ్చుకున్న పర్సనల్ అకౌంట్ నెంబర్ ఎవరిదని బయటపెట్టాలని డిమాండ్ చేశారు, ఇంత జరుగుతున్నా మెడికల్ కళాశాలలో పోలీసులకు ఎందుకు కంప్లైంట్ ఇవ్వలేదని మండిప ్డ్డారు, గతంలో కూడా ఇదే కళాశాలలో విద్యార్థినికి సంబంధించిన లాప్టాప్ మొబైల్ పోయినా కూడా కంప్లైంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారు,, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఒక సమస్యపై విచారణకు ఆదేశిస్తే పక్కనున్న కళాశాల సిబ్బందిని లేకుంటే రాష్ట్రస్థాయి సిబ్బందిని విచారణలో వేస్తారు కానీ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గుట్టు చప్పుడు కాకుండా తమ కళాశాల సిబ్బందిని ఎంక్వయిరీ కమిటీలో వేసి వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ నిజానిజాలు బయటకు రాకుండా చూస్తూ మొదటి కమిటీ వదిలేసి మరి రెండవసారి కమిటీ వేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని పేర్కొన్నారు.. మెడికల్ కళాశాలలో అకౌంటెంట్ విద్యార్థినిలను మీరు బయటకు చెబితే మీ మార్కులు మా దగ్గర ఉంటాయి మీ ఇంటర్నల్ మా దగ్గర ఉంటాయి మీరు మెస్ బిల్లులలో స్వాహా జరగలేదని బయటకు తెలపాలని లేకుంటే మీకు భవిష్యత్తు ఉండకుండా పోతుందని మెడికల్ విద్యార్థినిలను భయపెట్టడం సరైనది కాదని మండిపడ్డారు..విచారణ కమిటీ నియమించి తొమ్మిది రోజులు గడుస్తున్న నివేదిక ఎందుకు అందలేదని ప్రశ్నించారు,, తక్షణమే మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ సంఘటన పైన పోలీస్ కంప్లైంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎంతో చరిత్ర గలిగినటువంటి మెడికల్ కళాశాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ గారు మరియు రాష్ట్రస్థాయి వైద్య అధికారులతో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఇప్పటికే వైద్య విద్యను కొనలేక చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు వైద్య కళాశాలలో జరిగితే విద్యార్థులు చేరడానికి కూడా సమూహంగా ఉండరు కావున తక్షణమే ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మెస్ బిల్లులు తమ పర్సనల్ అకౌంట్ లోకి వేసుకొని స్వాహా చేసిన వారి పైన తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రస్థాయి అధికారులు కూడా కలిసి సమస్యను తెలియజేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకట్ నాయక్ చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు పవన్ బాబ్జాన్ ప్రవీణ్ కార్తీక్ తౌసిఫ్ ఉమేష్ సుభాష్ సుభాహన్ యశ్వంత్ సోమేశ్ యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.